సీత మెల్లిగా కళ్ళు తెరిచింది.

దూరంలో ఎద్దుల బండ్ల సవ్వడి వినవస్తున్నది. బళ్ళు యీ మలుపు తిరగడానికీ, నాలుగు ంటలు కొట్టడానికీ సరిగ్గా ఉంటుంది.

గొంతును పెనవేసుకున్న మురళి చిన్ని హస్తాల ంచి మెల్లగా విడదీసుకొని లేచింది. కిటికీ గ్గర నిల్చుని వీధిలోనికి చూడ నారంభిం ంది. వీధి దీపం వెలుతురు మినహా అంతా కటిక కటి, నిశ్శబ్దం.

"పోతే పోనీ పోరా ...."

ఏదో బండివాడు కూనిరాగంతో ఒక సినిమా టను, నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూ పాడ నారం ంచాడు. వీధి కాలసర్పంలా పెరిగిఉన్నది—జీవితం ?

నిదానంగా కిటికీ దగ్గరనుంచి లోనికి వెళ్ళింది. ుభ్రంగా ముఖం కడుక్కొని, కుంకుమబొట్టు ట్టుకుంది.

తివాచీ పరుచుకొని, వీణను ఎత్తుకొని మెల్లిగా ుటింది. 'రింగ్, రింగ్' అనే శ్రుతి పలికింది.

"సీతా, లేచావామ్మా"—అని అడిగారు తండ్రి.

"అవును నాన్నా"

"సరే పాడుకోమ్మా"

హృదయంలోని ఆవేశాన్నంతా 'రింగ్' అనే దంలో వెలువరించింది. హృదయానికీ, సంగీతానికి ండే అంతరం చాలా చిన్నది. ఓంకారంగా లేచింది మె కంఠం.

"రారా, కృష్ణా, రాధాకృష్ణా, రా, రా"

కృష్ణుడే పరుగెత్తుకొని వస్తున్నాడా ?

గడియారం ఐదు కొట్టింది.

ఐదు గంటలకు లేపమన్నాడే, రాము? ఇంకా పది జుల్లో పరీక్ష లున్నాయి కదా ?' అని అను టూ రాముని లేపడానికి వెళ్ళింది. తండ్రి ని దాటుతున్నప్పుడు 'ఓం పార్థాయ ప్రతి 'ధితాం భగవతా' అని తండ్రి 'భగవద్గీత' చద ం వినవచ్చినది. కాస్సేపు అలానే నిల్చుంది. ంతిదేవత ఈ ఇళ్ళలోనే నివసిస్తున్నదా ?

"రాము, రాము"

"ఏమిటక్కయ్యా ?"

"ఐదు గంటలకు లేపమన్నావు కదరా ?"

"పోక్కయ్యా, ఇంకా పావుగంట ఆగి లేప య్యా"

"ఇప్పుడే ఐదు కొట్టేసిందిరా, కుంభకర్ణా"

'అచ్' అంటూ లేచి కూర్చున్నాడు రాము.

"అక్కయ్యా, నేను నీ రూంకు వస్తున్నాను. ు కొన్ని సందేహాలు ఉన్నాయి, తీర్చాలి"

'అలాగేరా, నేను నాన్నకు వేడినీళ్ళు పెట్టి ్తు, నీవు పో !"

"సీతా, గంట ఏమైందమ్మా ?"

"నీవు ఎదుకోవమ్మా, ఇంకా ఇప్పుడు ..దుం ు పాలవాడు కూడ రాలేదు."

ప్రక్కలో పడుకునివున్న కాంత ముసుగులో .. "అక్కయ్యా, నీ గది తలుపు కాస్త మూయ్యి. గు కళ్ళలోనికి పడుతోంది. ఈ రాము వేరే తు దించుకొని చదువుతున్నాడు" అని అంది

"సావే, కుంభకర్ణి" అని నవ్వుకుంటూ త్రిని ు విడిచింది.

గదిలోనికి అడుగెట్టుతూనే "అమ్మా .... నేను .... లేచాను" అని అంటూ కేక వేశాడు మురళి.

"నా రాజా, ఏదీ రెండు 'జంప్' చేసి, మొహం కడుక్కోపో, చూద్దాం, మామ చదువుతున్నాడు, నువ్వూ చదువుదుగాని."

"మామా, నేను దూకుతాను, ఒన్ .... టూ ... అంటూ మంచం నుంచి దూకి పరుగెత్తాడు మురళి.

"ఏమిటిరా, నీ సందేహాలు, ఎకనామిక్సా, లాజిక్కా"

"అంతా ఈ వాల్మీకి రామాయణంలోనే అక్కయ్యా, తల, తోక తెలియడంలేదు. ఈ వాల్మీకి నా ప్రాణాలు తీయడానికి పుట్టాడు !"

"ఏదీ అర్థంకాలేదు ? ఓ, అశోకవనంలో, సీత రాముని తల్చుకొని ఏడుస్తూ ఉండే అధ్యాయమా ? చాలా బావుంటుందే మరి"

"ఆ ... నీకు బావుంటుంది. సరే, చెప్పక్కయ్యా"

సీత నిదానంగా ప్రారంభించింది. సీత స్థితిని వర్ణిస్తూంటే, మనస్సులో తన స్థితిని తలుచుకొంది.

రామాయణంలో సీత రాముడిని తల్చుకొని, ఏడుస్తూంది. సీత పెదవులు కొరుక్కుంది. తాను కూడ, తల్చుకొని శోకించలేదా, ఒకనాడు ? ఏనాడూ నవ్వుతూ ఉండే ఆయనని తల్చుకొని ఏడవలేదా, మొదట్లో ?" ఎప్పుడు వచ్చి తన్ను తీసుకొని పోతాడా, అని ఏడుస్తోంది, సీత. ఇక్కడ ఒక చిన్న మార్పు; ఈ సీతను పిల్చుకు వెళ్ళడానికి 'అతను' రానేరాడు. జీవితంలోనుంచి ఒక ప్రక్కకు తోసేశాడు. కంఠం గద్గదికమైంది, సీతకు.

"అమ్మా, నేను మొహం కడుక్కున్నా !"

"సరి, సరి, పోరా, అమ్మ నాకు పాఠం చెప్తుతూ ఉంటే, తొందర చెయ్యకు"

"సరే అమ్మ, నేను అలాగే చేస్తాను. నేను పోను" అని తల్లిని కౌగలించుకున్నాడు, మురళి.

"మురళి, మంచి పాపాయివి కదూ నీవు, పోయి పాఠాలు చదువుకుంటే, నేను నిన్ను ముద్దెట్టుకుంటాను !"

"సరేమ్మా" పోతున్న మురళి, మామను వెక్కిరించడం మరవలేదు.

"చూశావాక్కా, పిడ్డి. సరే, చెప్పు ! ఇంకా 'నల దమయంతి' వేరే ఉంది.

"ఏమిట్రా, అన్ని పాఠాలు నన్నే చెప్పమంటావు, కాబోలు"

"అవునక్కయ్యా. 'వాల్మీకి రామాయణం', 'నలదమయంతి' నీవు చెప్తేనే బావుంది. మిగతా రేపు చూసుకుందాం. ఏమైనా 'రామాయణం' చదవడానికి బావుందికదా ?"

"కాస్సేపు ముందర, వాల్మీకి ఎందుకు పుట్టాడో అని అన్నావు."

"పో అక్కయ్యా, సరదాకోసం అలా అన్నాను. సగేనక్కా, సీత, సావిత్రి మాదిరి ఆడవారు, ఇప్పుడు కూడా ఉన్నారా ?"

హృదయం ఉప్పొంగింది. "లేకపోలేదురా. ఎందరో ఉన్నారు. కాని భార్య ప్రేమకు అర్హమైన భర్తలే, లేరురా !"

"లిప్స్టిక్, నైలాన్‌లు వేసుకుని తిరుగుతూన్న పతివ్రతలకు మేము దణ్ణాలు పెట్టాలి !"

"పొరబడుతున్నావు రాము" భర్త మారిపోయుంటే కూడా, చెడ్డవాడుగా ఉంటే కూడా 'ఒకనాడు మంచి మనిషిగా ఉండేవాడు' అని తల్చుకొని సుఖపడుతూండేవారు కూడ పతివ్రతలే!"


"భేష్, ఏమిటే ప్రసంగాలు."

గుమ్మందగ్గిర నిల్చునిఉన్న దయారాంవేపు చూశారు సీత, రాము.

"లేదన్నయ్యా, భర్త ఎలాంటివాడైనను, వానికి విధేయంగా ఉండేవారే పతివ్రతల అని అంటూంటే, వాని ఒకనాటి మంచితనాన్ని తల్చుకొని, వాడ్ని విడిచిపెట్టి జీవిస్తూండేవారుకూడ పతివ్రతలే అని అక్కయ్య చెప్తుతూంది"

"మంచి ప్రశ్న వేశావురా ! ఏమిటి సీతా, నీకి జవాబు ఇస్తూన్నట్టే, పాలవాడు వచ్చినది కూడా మర్చిపోయినావే ! ఒరే, మీ వదిన నన్ను పాలు పట్టుకురమ్మని చెప్పి, తాను పెరటిలోనికి వెళ్ళింది, ఆమె పతివ్రతా, కాదా ?"

"అరె, పాలవాడు వచ్చేశాడు ?" అని అను



ఉంటూ పోతున్న సీత కంట [illegible] గమనించక పోలేదు అన్న, జయరాంకు.

సీత గదిలోనించి వెళ్ళుతూనే 'ఒరే, రాము' అని పిల్చాడు.

"ఏమిటన్నయ్యా ?"

"వరే, నీకు మెదడు ఉన్నదా ? సీతను ఏమి అడగాలి, ఏమి అడగకూడదు అని తెలియనక్కర్లేదు? ఐదు సంవత్సరాలుగా మేము ఆమె దేనిని, మర్చిపోవాలి అని చూస్తున్నామో, దాన్నే తవ్వి గొట్టి లేపుతున్నావు కదరా ? ఐదు ఏళ్ళుగా 'వాని' మీద ఒక్క కుర్ర చెప్పకుండా, నోరు తెరవకుండా ఉండే, సీతేరా నిజమైన పతివ్రత" అని ఆవేశంతో అన్నాడు జయరాం.


"నేను దాన్ని ఆలోచించనే లేదన్నయ్యా"

"[illegible]" [illegible] సగ్గ్రతి [illegible]

"అమ్మా ఆరుగంటలైంది. పాలు తీసుకొన్నా, కాఫీ పెట్టనా ?"

"హాం .... స్టవ్‌లో నీళ్ళు పెట్టు. నేనూ

—47 వ పేజీ చూడండి



వస్తామమ్మ. శ్యామల ను పూజకు పూలు పట్టుకుదమ్మను. కాంతా, ఏవిటీ నిద్ర ? ఇప్పుడే ఇలా ఉంటే, రేపు ఇంకొకరింటిలో ఎలా ఉంటావో ? మీ నాన్న చనువు నిన్ను చెడగొట్టు తూంది. మీ అక్క కూడ ఇలాగే ....'' వోరు కొరుక్కుంది పార్వతమ్మగారు.

వినీ, వినపడనిదానిలాగ వెళ్లిపోయింది సీత. జీవితంలో చెవిన వినేదంతా, ఇంపుగా ఉండడానికి వీలు లేదు. చెవినపడే సమాచారా లన్నిటినీ మనస్సుకు తీసుకుంటే, మనస్సే ఒక మురుగు కాలవలాగ అయిపోతుంది. సీత తన మనస్సును ఒక నిర్మలమైన సరస్సులాగ ఉంచుకొంది, అక్కడ అపరిశుభ్రానికి తావేలేదు.

''సీతా, కాఫీ త్రాగావా ?''

''ఇదుగో, నాన్న కిచ్చిన తర్వాత తాగుతాను. ఏమిటమ్మా వాణ్ని అస్తమానం అలా నడుములో ఉంచుకోడం ? దిగరా క్రిందకు, మురళీ !''

''పర్వాలేదులే, చక్కగా చదువుకుంటూ ఉంటే, నేనే ఎత్తుకున్నాను. నేను నాన్నకు కాఫీ యిచ్చి వస్తాను నాకూ కాస్త కలిపిపెట్టు !''

బామ్మ వెళ్లిన తర్వాత, మురళి తల్లినే చూస్తూ అమ్మా, నా పాఠాలు అర్థంకాలేదమ్మా'' అని అన్నాడు.

''అరే, నీకు కూడ సందేహాలా ?''

''అమ్మా 'మా ఇల్లు' అనే పాఠంలో 'మా ఇంటిలో అన్న, అమ్మ, అక్కయ్యా, నాన్న అందరూ ఉన్నారు'' అని వ్రాసి ఉందమ్మా ! మరి నాకు .... అమ్మా .... నాకు నాన్న లేడా ?''

సీత చేతిలోని 'ఫిల్టర్' జారి కింద పడింది.

''రాజా, మన రూంలో ఉండే ఫొటోనేరా, మీ నాన్న''

''మరీ, ఆ నాన్న నన్ను ముద్దెట్టుకోనేలేదే ?''

''నేను, నిన్ను ముద్దెట్టుకొంటావురా'' అని అంటూ వాడిని ముద్దెట్టుకొంది.

''అమ్మా, మన నాన్న ఎక్కడమ్మా''

''మరీ .... వారు .... ఇంక ఎప్పటికీ రానేరారు.''

''సీతా ! ఏమిటీ, అన్యాయం ? బ్రతికి ఉండే వాణ్ని రానేరాడని అంటున్నావే ? బావుందా ?'' అని కేకవేసింది పార్వతమ్మగారు.

''నావరకూ ఇకమీదట 'వారు' రారమ్మా'' అని అంటూ వంటగది వైపు వెళ్లిపోయింది. పార్వతమ్మ దిగ్రృమతో అలాగే నుంచుని ఉండిపోయింది.

''అమ్మా, ఇవాళ ఏమి వండను ?'' కన్నీళ్ల చిహ్నమే లేదు సీత ముఖంలో.

''ఏదో వండండి. ఇవాళ మార్కెట్టుకుపోయి సామానులు పట్టుకువద్దామనుకున్నాను. కానీ వీలేలేదు.''

''నేను పోయి వస్తానమ్మా. సాయంత్రం మురళీను స్కూలునుంచి పిల్చుకొని రావచ్చు. సామానుల పట్టీ యివ్వు.''

పదకొండు గంటలకు ''పోయి వస్తానమ్మా. నాలుగు గంటల్లోగా వచ్చేస్తా'' అని అంటూ పోతున్న సీతను చూసి గాఢంగా నిట్టూర్చింది పార్వతమ్మ.

# సీత

17-వ పేజీ తరువాయి

''ఒరే జయురాం, 'వాడు' అమెరికానుంచి ఎప్పుడు వస్తాడో తెలిసిందా ?''

''ఈ వారం వచ్చేలాగుంది. వాళ్ల ఇంటివారు ముఖం యిచ్చి మాట్లాడడానికే యిష్టపడలేదు. మన సీత కథలు రచించేదీ, రేడియోలో పాడేది వాని చెవిన పడితే, వాని మనస్సు మారి వచ్చి పిల్చుకొనిపోతే సీత అదృష్టం.

''హుం .... దానికి మంచిరోజులు ఎప్పుడు వస్తాయో తల్లి నిట్టూర్చింది.

* * *

రిక్షాలోనుంచి మురళితో దిగింది సీత. 'సామాను లన్నీ లోనికి పట్టుకెళ్లు' అని బండివానికి చెప్పి గుమ్మం తలుపు తట్టింది. లోపల జరుగుతున్న సంభాషణ ఆమె చెవిలో పడింది. సంభాషణ మధ్యలో వినవస్తున్న ఆ కంఠం .... ? ఆ కంఠాన్ని ఆమె విని ఐదు సంవత్సరాలు కాలేదా? ఆఖరుసారిగా ఆ కంఠం అన్న మాటలు ''నీకూ, నాకూ ఎలాటి సంబంధమూ లేదు'' అనేవి విషపూరితమైన మాటలుకదా ? కాని, ఆమె హృదయంలో ఎలాంటి మార్పూ రాలేదు. ఆమె హృదయంలో, ఏదో ఒక మూలలో చీకటి అలుముకుందా ? ఆ చీకటి తొలగనే తొలగదా ?

తలుపు తెరుచుకుంది. ''సీతా, నీ కష్టాలన్నీ నేటికి తీరిపోయినాయి సుమా. అల్లుడు నిన్ను పిల్చుకొని పోవటానికి వచ్చేశాడు.'' అని అంటున్న తల్లిని లక్ష్యపెట్టకుండా, రిక్షావానికి చిల్లర డబ్బు అందించింది.

ఒకే ఒక క్షణం. కళ్లు దించింది సీత.

''మురళీ, మీ నాన్నరా'' అన్నాడు రాము.

అమ్మను గట్టిగా కౌగలించుకున్నాడు మురళి. ఆ'ముద్దెట్టుకోకుండా' ఉండే నాన్నే వాడికి ఇష్టమా ?

సీత కళ్లు తడిశాయి. ఐదు ఏళ్లనాడు .... భర్త ఆస్పత్రిలో ఉండే సమయం, 'బోర్డింగ్' స్కూల్లో చదువుతున్న కొడుకు చనిపోయినాడు అన్న సంగతి విన్న స్నేహితురాలిని సమాధానపరచి, ఆమెను కొడుకు శవాన్ని తీసుకురమ్మని పంపి, ఒకే ఒక రాత్రి, ఆపదలో ఉన్న ఆమె భర్తకు కాస్త గంజినీళ్లు పోసిన తనను 'వ్యభిచారిణి' అనే పట్టంతో నిందు మోపి ఉన్నా పుట్టింటితో విడిచిపెట్టి, ట్రెయినింగ్‌కని అమెరికా వెళ్లిపోయిన అతని మూసుకపోయిన హృదయపు తలుపులు ఎలా తెరుచుకున్నాయి ?

''సీతా ! నిన్ను తీసుకుపోదామని వచ్చాను.''—అన్నాడు 'అతను'—నీలకంఠం.

''రాము, మురళిని లోనికి తీసుకెళ్లరా'' అన్నాడు జయురాం.

రాము, మురళి, ఇద్దరూ లోనికి వెళ్లిపోయారు.

సీత అతన్ని ధైర్యంగా చూసి ''ఎందుకు ?'' అని అడిగింది.

''నీ యిల్లు అదేకదా ? నీ యింటికి రమ్మంటున్నాను !''


''ఆ యిల్లు నాది కాదని ఐదేళ్లనాడే తేలిపోయింది.''


''పాత కథలను కదల్చవద్దు, సీతా !''

జయురాం, పార్వతమ్మగారు లేవడానికి ఉపక్రమించారు. గుమ్మం తలుపు దగ్గిర నిల్చున్న సీత : ''అమ్మా, అన్నయ్యా ఇద్దరూ కూర్చోండి. మీరు వినకుండా ఉండవలసిన రహస్యాలు వారితో మాట్లాడడానికి నాకు ఇష్టంలేదు.''

అతన్ని దీర్ఘంగా చూసి : ''నాడు కుదరని నమ్మకం నేడు ఎలా కుదిరింది ?''

అతను సిగ్గుపడుతూ : ''మన వివాహం విజ్ఞాన్ని నిరూపించింది, నేను నీకూ; నీవు నాకూ కావాలనే విజ్ఞాన్ని. ఐదు సంవత్సరాలునాలో మార్పుతెచ్చినవి'' అన్నాడు.






## సీత

ఆమె అమిత గంభీరంగా : "విరహం అంతగా నా మనస్సును మార్చలేదు."

"అలాగైతే .... ?" అన్నాడు అతడు.

"నేను ఇక్కడే ఉండడానికి నిశ్చయించుకున్నాను" గట్టిగా వచ్చింది జవాబు.

"ఏమిటి సీతా ఇది !"

"సీతా ! బాగా ఆలోచించి చెప్పవమ్మా!"

సీతకంఠం మాటాడనేలేదు.

"అన్నయ్యా, నేనూ ఆలోచించే చెపుతున్నాను. పాలలో ఒక బొట్టు మజ్జిగనీళ్ళు పడితే, అది పాలు కాదు. 'వారి' మనస్సులో సందేహం ఆనాడే ఉదయించింది. నేడు 'వీరు' వేరొకరన్నయ్యా ! ఇక్కడ నిల్చుండే వీరు 'మజ్జిగ నీళ్లయినా తాగుతాను' అనేవారు .... " దుఃఖం కంఠాన్ని బంధించింది.

"సీతా నీమీదున్న ప్రేమే నన్ను సందేహపడడానికి చోటిచ్చింది."

"నాకూ మీమీద ప్రేమ ఉన్నది ! ఈ ఐదు సంవత్సరాల్లో మీరు 'మంచి' వారుగా ఉన్నారా అని నేను సందేహపడవచ్చుగదా ?"

"నీవు నన్ను నమ్మటంలేదా ?"

"ఐదు సంవత్సరాలు ఇద్దరం ఒకరుగా ఉన్నప్పుడు నన్ను మీరు నమ్మలేదు. ఐదు సంవత్సరాలూ ఒక ఉత్తరం కూడా లేకుండా ఉన్న నేను ఎలా నమ్మను ? నా మనస్సు విరిగిపోయింది. ఇక ఇద్దరం జీవితం సాగిస్తే కూడ, నేను మీ నడతను సందేహించవచ్చు. మీతో ఉండడానికి నాకు అర్హతలేదు. నేను ఒక సాధారణమైన స్త్రీని" అని లేచింది సీత.

దిగ్భ్రమచెందారు ముగ్గురూ.

తన గదివేపు నడిచింది సీత.

మురళి రాముతో "మామా, నాన్న దగ్గిరకు పోదాం" అని అన్నాడు.

రాము "పోరా, అమ్మ నాన్న వద్దని చెప్పేసిందిరా"

తల్లి దగ్గిర చేరుకున్న మురళి "అమ్మా, ఆయన నాన్నకాదా ?"

"లేదురా, రాజా. ఇదుగో మీ నాన్న" అని అంటూ అతని ఫోటో చూపెట్టింది, వెక్కి వెక్కి ఏడుస్తూ.

"అమ్మా, నాకు నాన్న వద్దమ్మా, నాకు నువ్వే కావాలి."

కొడుకును గాఢంగా కౌగలించుకొంది. ఆమె హృదయం అంటున్నది— 'ఈ చిన్నారి హస్తాలు రేపు బలవంతమైన హస్తాలుకాబోతున్నాయి, నన్ను రక్షించబోతున్నాయి.'

సూర్యుడు అస్తమిస్తే ప్రపంచమే అస్తమిస్తుందా ? రాత్రి చల్లని చందమామ లేదా ? చల్లని గాలి ఆమెను పులకరింపజేసింది. అది రాబోయే వసంతానికి చిహ్నం.

సీతను కాపాడబోతున్న చిన్న హస్తాలు ఆమె కన్నీటిని తుడిచాయి. ఆ చిన్న పెదవులు ఆమె చెక్కిళ్లను ముద్దెట్టుకున్నాయి. ఇంకా పొద్దు గూకేందుకు చాలాసేపు ఉన్నది. అయితే ఏమి ? సీత ఇంకా ముందు రాబోయే రోజు కోసం ఎదురు చూస్తూ ఉండిపోగలదు. ★



### పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన దర్శనమునుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా పూసపారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేమయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోకట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి,

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) Jullundur City.**